RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 114 పేజీలు: 08 బుధవారం08 అక్టోబర్2025




# నవంబర్ లోఇందిరమ్మ చీరలు పంపిణీ

ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ చీరల పంపిణీపై మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. వచ్చే నెల అనగా నవంబర్ 19 ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. సోమవారం సిరిసిల్లలో పర్యటించిన సీతక్క ఇందిరమ్మ చీరల పంపిణీపై స్పందిస్తూ.. వ్యాఖ్యలు చేశారు. అలానే నేత కార్మికులు ఉత్పత్తి చేసే దుస్తులు.. వాటి మీద వచ్చే ఆదాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సీతక్క మాట్లాడుతూ... సిరిసిల్ల నేతన్నలకు సంవత్సరం అంతా పని కల్పించేందుకు మరిన్ని ఆర్డర్లు ఇస్తామని తెలిపారు. వీటికి సంబంధించిన విషయాలపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తామని చెప్పారు.

# ఆర్థిక అభివృద్ధి కి ప్రమాదం

ప్రజా గొంతుక డెస్క్ ఉచిత పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి ప్రమాదంలో పడుతోందని, ప్రభుత్వాలు పరిమితికి మించి అప్పులు చేయాల్సి వస్తోందని వెంకయ్య నాయుడు తెలిపారు. ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ప్రయోజనం ఏంటి అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని శ్వేతపత్రం రూపంలో ప్రజలకు తెలియజేయాలని వెంకయ్య నాయుడు డిమాండ్ చేశారు. ఐదేళ్లలో ఎంత అప్పు చేస్తున్నారో, అందులో ఎంత తిరిగి చెల్లిస్తున్నారో ప్రకటించాలని కోరారు.





# రాష్ట్రంలో ఇప్పుడు కల్తీ లిక్కర్ మాఫియా

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఇప్పుడు కల్తీ లిక్కర్ మాఫియా నడుస్తోందిఅని వైఎస్ జగన్ అన్నారు. దీనికోసం ప్రభుత్వ దుకాణాలను మూసేశారు.. చంద్రబాబు, ఆయనకు సంబంధించిన మాఫియాకు ప్రైవేటు దుకాణాలు అప్పగించారు. వేలం పాట నిర్వహించి.. బెల్టుషాపులు వారి మనుషులకే అప్పగించారు. వీళ్లందరికీ మళ్లీ పోలీసుల నుంచి ప్రొటెక్షన్. ఎమ్మెల్యేకు ఇంత, పోలీసులకు ఇంత, పైనున్న పెదబాబుకు ఇంత, చినబాబుకు ఇంత అని పంచుకుంటున్నారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మొత్తం చేతుల్లోకి తీసుకున్నారు. ఆ తర్వాత ఇప్పుడు ఇల్లీగల్‌గా ఆదాయాలు పెంచుకోవడానికి తెరలేపారు. వీరికి సంబంధించిన షాపుల నుంచి తమకు కావాల్సిన వారికి మాత్రమే ఆర్డర్లు ఇస్తున్నారు, ఇదోరకం మాఫియా.



# తెలంగాణలో టీడీపీకి కొత్త బాస్...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర అధ్యక్షునితో పాటు స్టేట్ కమిటీని నియమించాలన్న అంశంపైనా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.తరువాత పార్లమెంట్ కమిటీలను నియమించాలని నిర్ణయించారు. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వాలు నమోదు చేసినట్లు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందించడం ద్వారా....గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీలో యాక్టివ్‌గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు.

# బీఆర్ఎస్ ఛలో బస్ భవన్

ప్రజా గొంతుక డెస్క్ ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్ కి పిలుపునిచ్చినట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్.



# రిజర్వేషన్లను అడ్డుకుంటే తరిమికొడతాం



ప్రజా గొంతుక డెస్క్ బీసీల ఎదుగుదలను కొంత మంది ఓర్వడం లేదని మండిపడ్డారు. బీసీలకు న్యాయం జరిగేందుకే హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేశామన్నారు. ఇప్పటి వరకు బీసీలు ముఖ్యమంత్రి కాలేదని 42 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు సమిష్టిగా కలిసి ముందుకు రావడం హర్షించతగిన పరిణామం అన్నారు. బీసీలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ప్రతి దశలోనూ అగ్రకులాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం08 అక్టోబర్2025



## బీసీ ఉద్యోగులకు పదోన్నతల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

కళ్లకు గంతలతో నిరసన తెలిపిన బీసీ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో మంగళవారం బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు కేవలం 15% మాత్రమే రాష్ట్ర జనాభాలో బీసీలు 56% ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలు తొమ్మిది శాతం మాత్రమే ఇది కాదా బీసీలపై వివక్ష కేంద్రంలో 54 లక్షల ఉద్యోగాలలో బీసీలు ఏడు లక్షల 62 వేలు మాత్రమే మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు కల్పించినప్పటికీ 15% వాటా కూడా ఇప్పటికీ లేదు కాబట్టి ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెడితే తప్ప బీసీల ప్రాతినిధ్యం పెరగదనేది నిజం రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 క్లాస్ 4ఏ ప్రకారం జనాభా ప్రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని స్పష్టంగా పేర్కొన్నారు జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని స్పష్టంగా పేర్కొన్నారు జనాభా నిష్పత్తిలో రాతినిధ్యం లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని పలు సందర్భాల్లో కోర్టులు తీర్పులు చెప్పాయి అలాగే నాచప్పన్ కమిషన్ మండల కమిషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిషన్ ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేశాయి అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీలకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం ఇది బీసీలపై వివక్ష కాదా అని అడుగుతున్నాం ఇప్పటికైనా రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 క్లాస్ 4 ఏ ను అమలు చేసి బిసి ఉద్యోగులకు పదోన్నతల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్,సీనియర్ నాయకులు తుల మధుసూదన్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నర్సయ్య ,గజ్జల్లి వెంకన్న,శాకాపురి భీమ్సేన్, కీర్తి బిక్షపతి, అంకం సతీష్ ,పంపరి వేణుగోపాల్, వేముల అశోక్,శెట్టిపల్లి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది,జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన యొక్క సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెనక్కి తీసుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





## యువత రాజకీయాలలోకి రావాలి.. బిజెపి పార్టీలో భారీ చేరికలు

రోజు రోజుకు మారుతున్న రాజకీయం... బిజెపి పార్టీకి మద్దతు పెద్దపులి నాగారం గ్రామంలో బిజెపి పార్టీకి మద్దతుగా యువత (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్, ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, ఆధ్వర్యంలో... బిజెపి పార్టీకి మద్దతుగా.. స్థానిక సంస్థలు గెలిపే లక్ష్యంగా.. పార్టీ కోసం పని చేస్తామని స్వచ్ఛందంగా.. బిజెపి పార్టీలోకి యువత పెద్ద ఎత్తున పార్టీలోకి రావడం జరిగింది.. ప్రతి ఒక్కరికి బిజెపి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్,

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం.

( 1995 - 96 బ్యాచ్ ) బుధరావుపేట. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) . వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో 05 అక్టోబర్ 2025 ( ఆదివారం ) రోజున జడ్.పి.హెచ్.ఎస్, బుధరావుపేట లో 1995- 96 బ్యాచ్ చదివిన పదవ తరగతి విద్యార్థులు తమ స్నేహితులతో కలసి , తమకు విద్యా నేర్పిన ఉపాధ్యాయ బృందానికి ఘన స్వాగతం పలికారు. ఉపాధ్యాయ బృందాన్ని వేదికపై ఆహ్వానించి సత్కరించారు. ఆనాటి మధురానుభూతులను, స్నేహితులతో , ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాస్య వెంకటేశ్వర్లు, తోట రవీందర్, గంగాధర్ , ఆదినారాయణ, బెంజిమెన్, ప్రభాకర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో చదువుకున్న విద్యార్థులను గుర్తు చేస్తూ దిశా నిర్దేశం చేశారు . సమాజానికి ఉపాధ్యాయుడే దిక్సూచి లాగా పనిచేస్తాడని, ఏ వృత్తికి లభించని గౌరవం కేవలం ఉపాధ్యాయ వృత్తికే లభిస్తుందని, విద్యార్థులంతా ఎప్పటికీ ఇలాగే ఐక్యమత్యంగా ఉండాలని , గ్రామీణ ప్రాంతంలో పనిచేయడం తమకు గర్వంగా ఉందని, ఉపాధ్యాయులంటే విద్యార్థులకు వినలేని గౌరవం ఉండేదని, చదువు పట్ల శ్రద్ధతో ఉండేవారని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినప్పుడు అందరి సహకారం ఉండేదని, విద్యార్థులంతా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని, 30 సంవత్సరాల తర్వాత కూడా మమ్మల్ని ఆహ్వానించడం చాలా గర్వంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కొనసాగించిన, విద్యార్థులకు నాయకత్వం వహించిన బండి కృష్ణమూర్తి మాట్లాడుతూ 30 సంవత్సరాల తరువాత స్నేహితులందరూ ఉపాధ్యాయులతో కలవడం చాలా సంతోషించాల్సిన విషయమని, ఇలాంటి మధురానుభూతిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, స్నేహితులంతా తమకున్న స్నేహాన్ని నిరంతరం కొనసాగించాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో తమతో పాటు చదువుకున్న వాసవి కుమారుడిని ( మనోజ్ ) ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. మనోజ్ గ్రూప్ 1 ఆఫీసరుగా సెలెక్ట్ కావడం గర్వకారణంగా ఉందని , ప్రత్యేక సన్మాన కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ కలిసి అనారోగ్యానికి గురైన వెంకటరామ నరసయ్య సార్ ను , ఆత్మీయంగా కలిసి , యోగక్షేమాలు , ఆరోగ్యాన్ని గురించి విచారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాస్యం వెంకటేశ్వర్లు, తోట రవీందర్, గంగాధర్ , ప్రభాకర్ , బెంజిమెన్, సూర్యనారాయణ , శేషయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరితోపాటు విద్యార్థులు విష్ణు బాబు, వీరన్న, వెంకటేశ్వర్లు, హుస్సేను, శ్రీకాంత్, వెంకన్న, రాము, కృష్ణ, సీతారాం, శ్రీనివాస్, నిజాముద్దీన్, ఫరీద్, కండియా, సుధాకర్,, రాఘవాచారి, కర్ణాకర్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, శ్రీనివాస్, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, వెంకన్న,, శ్రీనివాస్, యాకస్వామి, శుక్రుమియా, స్వామి, రమేష్, విజయ్ కుమార్, సుధాకర్, రియాజ్, పాపారావు, శ్రీనివాస్, వెంకన్న, సువర్ణ, పూర్ణిమ, హేమలత, షైనజ బేగం, వాసవి, ఉమారాణి, మాధవి, సరిత, విమల, హేమ, బిపాషా, సుశీల, కవిత, స్వరూప , శోభారాణి విద్యార్థులు పాల్గొన్నారు ( సుమారు 56 మంది విద్యార్థులు) . ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతంగా పూర్తి చేశారు.




## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో.

## కొమురం భీమ్ 85 వ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం మంగళవారం తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జల్ - జంగల్ - జమీన్ నినాదం తో నిజాం సర్కారు పై సమర భేరి మోగించిన యోధుడు , ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దు బిడ్డ గోండు బెబ్బిలి కొమురం భీం 85 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమురం భీం చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన కోసం నిజాం నిరంకుశ పాలన లో గిరిజనలకు జరుగుతున్న అన్యాయాల పై ఎలిగెత్తిన వీరుడు , భూమి , నీరు , అడవి పై హక్కుల కోసం చేసిన పోరాటం లో అమరుడై గిరిజనుల ఆరాధ్య దైవమయ్యాడు కొమురం భీం. ఓ వైపు దేశ వ్యాప్తంగా స్వాతంత్ర పోరాటం మహా ఉద్యమంగా కొనసాగుతుంటే మరో పక్క తెలంగాణ లో నిజాం నిరంకుత్వం , రజాకార్ల ఆగడాలపై తిరిగుబాట్లు జరుగుతున్న రోజులవి ఈ రెండు ఉద్యమాలకు సమాంతరంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడివిల్లో కొమురం భీం నాయకత్వంలో గిరిజనులకు స్వాతంత్రం కోసం పోరాటం కొనసాగింది. ఆదివాసీల పై నిజాం అనుచరులు చేస్తున్న ఆగడాలను సహించలేక సాయుధ పోరే సమస్యకు పరిష్కారం అని నమ్మి 1940 కి ముందు జోడే ఘాట్ పోరాట గడ్డ పై తుపాకీ ఎక్కు పెట్టి తనదైన గెరిలా వ్యూహాలతో నిజాం సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టి నిజాం గుండెల్లో నిదురపోయిన కొమురం భీం పోరాట స్ఫూర్తి తో సామాజిక తెలంగాణ కోసం పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మరియు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పి నర్సయ్య , ఏ రాజేశం , సిహెచ్ రామస్వామి , జే నారాయణ , జి శ్రీనివాస్, శంకర్ , తిరుపతి , భాస్కర్ రావు, రెడ్డన్న , కృష్ణన్న తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా కొమురం భీం కు మా జోహార్లు గోండు బెబ్బిలి కొమురం భీం అమర్ హై అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.





## ఓటు చోరు - గద్దె చోడ్....

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఓట్ల చోరీకి పాల్పడుతున్న ఎలక్షన్ కమిషన్ ప్రజా గొంతుక వర్ధన్నపేట ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ చౌరస్తాలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు అనంతరం ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ సంతకాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు ఓటు చోరీ పై బూత్ స్థాయి, మండల,డివిజన్, గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది దేశ ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రజలు క్షేత్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలి అని పిలుపునిచ్చారు అన్నారు భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశ స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బీజేపీ నాశనం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని, ఆ హక్కును చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం అని ఎంపీ తెలిపారు కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ గ్రామ స్థాయి స్థానిక కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రధాన రహదారికి

## శాశ్వత పరిష్కారం చూపండి - శ్రీరాములు అందెల

ఒక వర్గం ఓట్లతో గెలిచినందుకు హిందువులపై వివక్ష చూపుతున్న సబితా ఇంద్రారెడ్డి – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని ప్రసిద్ధిగాంచిన సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి గత నెల రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు రోడ్డు మార్గం పూర్తిగా మునిగిపోవడంతో భక్తులు ఆలయానికి వెళ్లే మార్గంలో అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధాన రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం తర్వాత అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆలయంగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయం అని పేర్కొన్నారు మరి అలాంటి ఆలయానికి సరైనటువంటి ప్రధాన రహదారి లేకపోవడం...ఉన్న రహదారి కూడా భారీ వర్షాలకు మునిగిపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎండోమెంట్ గాని ప్రభుత్వం గాని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గాని హిందువుల సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా హిందూ ఆలయాల సమస్యలను పట్టించుకోవట్లేదని కేవలం ఒక వర్గం మెప్పుకోసం హిందువులపై వివక్ష చూపుతున్నారని ఆగ్రహించారు. వెంటనే ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని డబుల్ లైన్ రోడ్డుగా నూతనంగా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ హయాంలో సబితా ఇంద్రా రెడ్డి ఓఆర్ఆర్ నుండి ఆలయం వరకు 100 ఫీట్ల రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హిందువులకు ఇచ్చిన హామీలు మర్చిపోతారు కానీ జల్పల్లి మున్సిపాలిటీ లో ఒక వర్గానికి ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని పనులు పూర్తి చేశారని మరి హిందువులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెరువులను నాడు సబితా ఇంద్రారెడ్డి అనుచరులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేశారని వాటిపై నేటికీ హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మాజీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీను, శ్రీనివాస్ నాయక్, స్వామి గౌడ్, రవి నాయక్, శ్రీశైలం యాదవ్, మహేష్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.





# ఓట్ చోరీపై తెలంగాణ కాంగ్రెస్ కదం.. సిహెచ్ యాదయ్య



ఊరూరా సంతకాల సేకరణ యుద్ధం..ప్రతి గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ం సిహెచ్ యాదయ్య(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో... సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఐసిసి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్ ) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం అమీర్పేట్ గ్రామం లో ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..– ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.తొలగించిన అర్హుల ఓట్ల నమోదు, ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందే ఫోటోలతో కూడిన ఓటర్ లిస్ట్ ను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తుంది.బీజేపీ చేస్తున అక్రమా ఓట్ చోరిపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ యుద్ధం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కడల భాస్కర్ మాజీ వార్డ్ మెంబర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,సంభ మల్లేష్ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెజె ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వర్కల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, దప్పు నరసింహ ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాస్వామ్యానికి దొంగఓట్లు గొడ్డలి పెట్టు: కేఎల్ఆర్





సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి హేయమైన చర్య ఆకులమైలారంలో సంతకాల సేకరణలో కిచ్చెన్న రాజ్యాంగం, రిజర్వేషన్లపై బీజేపీ దాడి చేస్తోంది: లక్ష్మారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్న కొన్ని వర్గాల ఓట్లను బీజేపీ ంఈసీ తొలగిస్తూ... కుట్రలకు పాల్పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.కందుకూర్ మండలం ఆకులమైలారంలో ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర సర్కార్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంపై దాడి చేయటం ంఈసీతో కుమ్మక్కు అయి అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు.అంబేడ్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కులం, మతం ఆధారంగా ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నట్లు కేఎల్ఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో జల్ పల్లి మున్సిపాలిటీలో వేలాది దొంగఓట్లు నమోదు చేశారని కిచ్చెన్న ఆరోపించారు.అర్హుల ఓట్లు తొలగించినా... బయట వ్యక్తుల ఓట్లు నమోదు చేసినా... ఉద్యమించాలని మహేశ్వరం నియోజకవర్గం పిలుపునిచ్చారు.రిర్వేషన్లు, రాజ్యాంగాన్ని అంతం చేయాలని బీజేపీ చూస్తుందని కేఎల్ఆర్ విమర్శించారు. ప్రతీ బూత్ స్థాయిలో వంద సంతకాలు పెట్టించి ఈసీకి నిరసన తెలపాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.



# అచ్చంపేటలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై దాడికి నిరసన

నిందితుడు రాకేష్ కిషోర్‌కు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నేతలు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆవరణలో అడ్వకేట్ రాకేష్ కిషోర్ జస్టిస్ గవాయి పై షూ విసరడం దేశ రాజ్యాంగం పైనే దాడి చేసినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు రాజ్యాంగ పరిరక్షణకు పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. కొంతమంది ఆర్ఎస్ఎస్ ముసుగులో ఇలాంటి దాడులు చేస్తున్నారని, వారికి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి జరిగిన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే ఈ సంఘటనపై వెంటనే స్పందించడం అభినందనీయమని తెలిపారు. నిందితుడు రాకేష్ కిషోర్‌పై ఉరిశిక్ష విధించాలని, ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో ఇలాంటి దాడులు పెరిగిపోతున్నాయని, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, శ్రీశైలం కుందా మల్లికార్జున్, జక్క గోపాల్, కాశన్న యాదవ్, అనిల్, రాజగోపాల్, మహాబలి, లక్ష్మీనారాయణ, విష్ణుమూర్తి, ఆనంద్, మోతె రాజు, పాండు, కే.శ్రీనివాస్, జి.అంజి, కే.అంజి, యాదన్న, జగదీశ్, కంచి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీం..

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):








వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి బిడ్డల హక్కుల కోసం ఆయుధం పట్టిన ఆదివాసీ వీరుడు,జల్ జంగల్ జమీన్ నినాదంతో ఎందరో పోరాటవీరులకు స్ఫూర్తినిచ్చిన మన్యంబిడ్డ కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ నివాళులు అర్పించడం జరిగింది.ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ అన్నారు. స్వయంపాలన,అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క. భీం పోరాట పంథానే చివరకు సరైన మార్గమని,తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీం అన్నారు.ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి డబ్భై రెండు ఏళ్లు పూర్తి కావస్తున్నదని గుర్తు చేశారు.స్వయంపాలన కోసం తెలంగాణ ప్రజలు అలుపు ఎరగకుండా ఉద్యమిస్తున్నారని తెలిపారు.స్వయంపాలన కోసం ఉద్యమిస్తున్న,తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు.జల్,జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. ఆదివాసీలపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ,పీడనలను ఎదిరించారు.చరిత పుటలో అనేకసార్లు ఓటమి చెందినా తమ జీవితమే యుద్ధమైన చోట తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు కొమరం భీం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, గోపాల్,హరిప్రసాద్,పాండు,బాలరాజు,ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం,బాల్య,హన్మ,అఖిల్,వెంకటమ్మ,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో చిన్నారి సహస్ర మృతి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కూతురు సహస్ర జాను,09 గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చిన్నారి మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు తన కళ్ళ ముందే కన్న కూతురు చనిపోవడంతో కన్నీరు మున్నీరుగా రోదిస్తూ తల్లడిపోతున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాల వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ రజిత, కుమార్ కుమారస్వామి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై ఎంఎస్ఎఫ్ తీవ్ర ఖండన




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై కాంగ్రెస్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అవమానకర వ్యాఖ్యలపై మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అచ్చంపేటలో జరిగిన పత్రికా సమావేశంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుక్కపురం మహేష్ మాట్లాడుతూ, "ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తున్న దళిత మంత్రిని ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి తగదు. దళిత మంత్రిగా ఉన్నందునే అవమానించారని మేము భావిస్తున్నాం. ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా దళిత వర్గాల ఆత్మగౌరవంపై దాడి" అని మండిపడ్డారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రజాస్వామ్య ఆందోళనలు ప్రారంభించనున్నట్లు హెచ్చరించారు.రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య మర్యాదలు పాటించాలని సూచించిన ఆయన, భవిష్యత్తులో దళిత మంత్రులను, మాదిగ వర్గ నాయకులను అవమానించే విధంగా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కొయ్యల భారత్, రమేష్, రాజు, సంపత్, మాదిగ విద్యార్థినులు ఐశ్వర్య, నందిని, శృతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం08 అక్టోబర్2025



## జంగమోనిపల్లి ఘటనపై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ. చెన్నయ్య పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం, జంగమోనిపల్లి గ్రామంలో దుర్గామాత వేడుకల సందర్భంగా మాల కులానికి చెందిన వారిని దర్శనానికి అనుమతించకపోవడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం రేపింది. ఈ సంఘటనపై స్పందించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ. చెన్నయ్య మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఆయన దళితవాడకు వెళ్లి బాధితులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం యాదవ సంఘ పెద్దలతో సమావేశమై సమానత్వం, సామరస్యంతో జీవించాలని సూచించారు.జీ. చెన్నయ్య మాట్లాడుతూ:"డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన చట్టాల ప్రకారం దేశం నడుస్తోంది. కులవివక్షకు ఈ దేశంలో స్థానం లేదు. ఎక్కడైనా అన్యాయం జరిగితే మాల మహానాడు దళితుల పక్షాన నిలుస్తుంది. మీరు అధైర్యపడకండిబీ చట్టం మీకు అండగా ఉంది" అని అన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘ నాయకులకు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కృషి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూరు వెంకటేశ్వర్లు, ఎన్ని పోతుల అనిల్, కుందా మల్లికార్జున్, కిన్నెర పాండు, గాజుల రాజు, సుధాకర్ బాబు, మనోహర్, గ్రామ పెద్దలు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండించండి

ఇలాంటి సంఘటనలు పురావతం కాకుండా చర్యలు తీసుకోవాలి మామిడి వెంకట్ రెడ్డి ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు



భువనగిరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై ఒక న్యాయవాది విచక్షణ రహిత దాడి జరపడం, న్యాయవాది ప్రధాన న్యాయమూర్తికి చెప్పులు విసరడం హేయమైన చర్యని అని ఆల్ ఇండియా లాయర్ల ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు భువనగిరిలో మంగళవారంబోల్లెపల్లి కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ప్రతి పౌరునికి మాట్లాడే స్వేచ్ఛ భావాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉన్నదని భారతదేశం సనాతన ధర్మంపై కామెంట్లను సహించదని చెప్పడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని వారు అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి వాక్కు స్వాతంత్రం ఇవ్వడం జరిగిందని తమకు తోచిన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందనివారు అన్నారు. న్యాయమూర్తుల స్వతంత్రత్వంపై నేరమైన దాడిగా, భారత రాజ్యాంగ బేసిక్ సిద్ధాంతాలలో ఒకటైన సెక్యులరిజం నైతికతను భంగం చేసిన చర్యగా చూడాలని. ఈ సంఘటనపై సమగ్ర, న్యాయపరమైన విచారణ జరప లని, ఆదురాచారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇలాంటి చర్యల ను ప్రధాన న్యాయమూర్తి ధైర్యంగా ప్రస్థావనలు కొనసాగించి, తమపై ఇలాంటి దాడులు సంభవించకుండా తాము చివరి వ్యక్తి అవుతారని ప్రకటించడం వారిని కమిటీ అభినందించింది. యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలకు ఈ ఘటన పై సంఘటిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య సహాయ కార్యదర్శి యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి, జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి హమీద్,గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





ప్రజాగొంతుక ప్రతినిధి (మల్దకల్) మద్దెలబండ గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆలయ చైర్మన్ సిద్దు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నేటి సమాజానికి వాల్మీకి మహర్షి ఆదర్శనీయుడని ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి వేటగాని వృత్తితో జీవితం గడిపి సప్త ఋషుల బోధనల ద్వారా అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహర్షి కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నిలువెత్తు నిదర్శనం వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ఏ వయసులో అయినా పట్టుదలతో పని చేస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించిన ఘనత వాల్మీకి మహర్షిది. కావున మద్దెలబండ గ్రామంలో ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మల్దకల్ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, కొత్తింటి నారాయణ,వాల్మీకి సంఘము అధ్యక్షులు సంటెన్న ఉపాధ్యక్షులు ట్యాంక్ కద్రెనర్సింహులు, మనోహర్, ఎమ్ బి కిష్టన్న, హరినారాయణ, జె ఆర్ బి కద్రెన్న, బుడ్డ రాజు,పూజారి కిష్టన్న, వెంకట నర్సింహులు, వి హెచ్ పి వెంకటేష్, కొత్తింటి నర్సింహులు, డోంగుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను జీర్ణించుకోలేక తొక్కుతున్న

రెడ్డి సంఘాలు సాయిని యాదగిరి వలిగొండ ప్రజా గొంతు ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, బీసీ సంఘాలువలిగొండ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ బీసీలమంతా గత సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలిసినదే, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికిక్షేత్రస్థాయిలో ప్రజాఉద్యమానికిపూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం సిపిఎం గర్దాసు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, ఆలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 7:మెదక్ జిల్లా.శివంపేట మండలంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ , అకాడమిక్ మానిటర్ అధికారి సుదర్శన్ మూర్తి , నవీన్, రాజు , సి ఎస్ ఎఫ్ ఫౌండేషన్ సభ్యులు సిరి మరియు ఆదిత్య,మండల విద్యాధికారి బుచ్చానాయక్ దొంతి ప్రాథమిక పాఠశాలలో మరియు వివిధ పాఠశాలలో పర్యటించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం ప్రాథమిక పాఠశాల దొంతి, హనుమాన్ బస్తీ, చెంది, పిల్లుట్ల, కొంతనపల్లి, దంతానపల్లి మరియు ఉన్నత పాఠశాల కొంతానపల్లి ను సందర్శించడం జరిగింది. విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకొనుటకై విద్యార్థులకు డిక్టేషన్ చెప్పడం వారి చేత రాయించడం పిల్లలకు చదివించడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రక్రియలు చేయించడం జరిగింది. చదువులో వెనుకబడిన విద్యార్థుల పైన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి తెలియజేయడం జరిగింది. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పెంచాలని లేనిపక్షంలో ఉపాధ్యాయుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల అవశ్యకతను జిల్లా విద్యాధికారి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## పోషణ మాసం సందర్భంగా అవగాహన



ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల గృహ సందర్శనలు వాటిపైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా సిడిపిఒ మమత, సూపర్వైజర్ సువర్ణ ,స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు రోజు ఆహారంలో తీసుకోవాలని, అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు..గర్భిణీ స్త్రీల ఇండ్లను గృహ సందర్శనలు చేసి వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కవ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్ర లు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం హద్విత జన్మదిన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ,విజయ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గవాయి పై జరిగిన దాడిని ఖండించండి



భువనగిరి ప్రజా గొంతుక భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై కోర్టులో జరిగిన దాడిని ఖండించలి అని టియుజెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు సభ్య సమాజం తలదించుకునేలా న్యాయ వ్యవస్థకుఇది చీకటి రోజు అని మాయని మచ్చని ఆయన అన్నారు ఈ దేశంలో మతం పేరుతో కులం పేరుతో మనుషుల్ని చూసినంత కాలం ఈ వ్యవస్థ ఇలాగ కొనసాగుతుందన్నారు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకు కులం పేరుతో మతం పేరుతో ఇంకా ఎంత కాలం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుమతం పేరుతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై యుద్ధం ప్రకటించినట్లేనని ఆయన అన్నారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి బుద్దిస్ట్ కావడం దళితుడు కావడం జీర్ణించుకోలేని అజ్ఞాని ఈ దాడి చేయడానికి ప్రధాన కారణం అన్నారు




## హాలియా మున్సిపాలిటీలో శ్రీ మహాత్మా వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:07

హాలియా మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ రోజు ఉదయం 11:30 నిమిషాలకు శ్రీ మహాత్మా వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి అధ్యక్షత వహించారు. కమిషనర్ మహర్షి వాల్మీకి జీవితం, ఆలోచనలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుతూ, ఆయన చూపిన నైతిక మార్గదర్శకాలు మనందరికీ ప్రేరణగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొని, మహర్షివాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కలిసిన
# ఎస్సీ సెల్ చైర్మన్ రావాల నరేందర్



వెంకటాపురం అక్టోబర్ (7)ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని భద్రాచలం ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నరేందర్ కుమార్( నాని) హైదరాబాద్ ఎమ్మెల్యే విశ్రాంతి భవనం లో కలసి పుష్ప గుజ్జాన్ని అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఆయన తో మాట్లాడుతూ వాజేడు వెంకటాపురం చర్ల మండలాల్లో రోడ్లు అద్వానంగా ఉన్నాయని ఎమర్జెన్సీ అయితే అంబులెన్స్ వెళ్లడానికి కూడా వీలు లేదంతగా లారీలు రోడ్లపై ఉండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలపై తమరు దృష్టి పెట్టాలని కోరినారు అదేవిధంగా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని కూడా వివరించారు. శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉండేలా పార్టీ నిర్ణయం తీసుకుంటుందని. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ను మండలాల్లో సీనియర్ నాయకులు ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని అలా చేసిన వాళ్లపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ యాక్షన్ తీసుకునే విధంగా నేను చూస్తానని మాట ఇచ్చారు. వెంకటాపురం లో ఉన్న సమస్యల గురించి వివరించి చెప్పి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారిని ఎస్ఎస్ఎల్ చైర్మన్ గారు వినతిపత్రం అందించారు.



# యువతకు మార్గదర్శకంగా నిలిచిన పల్లం యాదన్న

సుర్వి నరసింహా గౌడ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లం యాదన్న జీవిత ప్రయాణంలో సుమారు 56 సంవత్సరాల జీవిత కాలాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసి చౌటుప్పల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కొరకు కాంగ్రెస్ పార్టీ నే ఊపిరిగా భావించి చివరి శ్వాస వరకు భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ యువతకు మార్గదర్శిగా నిలిచి మా అందరికీ మార్గదర్శిగా నిలిచి నందుకు హృదయపూర్వక జోహార్లు తెలియజేసి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన.చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహాగౌడ్.పల్లం యాదన్న పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.మాజీ కౌన్సిలర్ బోడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, కాసుగు మధు తదితరులు పల్లం యాదన్న కు నివాళులర్పించారు.



# మంత్రి పొన్నం, క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో మండల అధ్యక్షులు మెదుంపెల్లి అంజయ్య మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు మాదిగలకు డబ్బులు మరియు పదవులు కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెదుంపల్లి అంజయ్య అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బాలే అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మహేందర్ రాష్ట్ర నాయకులు శనిగారపు కాంతయ్య ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు ఎంఆర్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొమ్మన దయాకర్ రాచర్ల భూమయ్య సుంకే రాజయ్య కోశాధికారి నల్లాల లక్ష్మణ్ కుంటల లక్ష్మి రాజ్యం గ్రామ శాఖ అధ్యక్షులు కుంటల బాబు ఆరెల్లి నారాయణ కృష్ణ వద్దూరి లింగయ్య మారంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా కొమురం భీం 85వవర్ధంతివేడుకలు

వెంకటాపురం అక్టోబర్ (7) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల, కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివాసి పెద్దలు, పాయం నాగేశ్వరరావు పశువుల సూర్యనారాయణలు కొమరం భీం విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు పూనెం రామచంద్రరావు, పర్శిక సతీష్, చింత సోమరాజు, చింత సమ్మయ్య, కుచ్చంటి చిరంజీవి మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం




అలుపెరగని పోరాటం చేసి, జల్ జంగిల్ జమీన్ నినాదం సృష్టికర్త అని కొని యాడారు. కొమురం భీం ఆశయాల సాదన కోసం, హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి, అమరుడైన వీరుడు కొమరం భీం అని ఆయన బాటలో నడవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్ ను రద్దు చేయాలని, 5వ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని, 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ప లక్ష్మి, సొర్లం నరసమ్మ, అట్టం అంజలి కుమారి, కనితి వెంకటకృష్ణ, కుంజమహేష్, తురస్ర కృష్ణ బాబు,తాటి రాంబాబు, ఉండం రామచంద్ర ప్రసాద్, సురిటీ దీపక్, తాటి నాగరాజు, గట్టుపల్లి సంజయ్ ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలోపాల్గొన్నకొండేటిశ్రీధర్

ప్రజా గొంతుక వరంగల్ ఈ రోజు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి ఆధ్వర్యంలో సత్యం కన్వెన్షన్ లో నిర్వహించగా నేడు ఆ సమావేశం లో పాల్గొని వచ్చే ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త, నాయకులు కష్టపడి వరంగల్ జిల్లాలో బీజేపీ జెండా ను ఎగరావేసి ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకునే బాధ్యత అందరికి ఉందని చెప్పుకొచ్చారు వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు %a%తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ గారు ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరు రమేష్, కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, మరియు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు




# శంషాబాద్ మున్సిపాలిటీలో అధికారుల సమీక్షా సమావేశం

పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనులపై కమిషనర్ సమీక్ష ప్రజా సేవల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచనలు ప్రజా గొంతుక, శంషాబాద్:శంషాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని కమిషనర్ (%శ్రీరాజ%) అధ్యక్షత వహించారు.సమావేశంలో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, వ్యాపార అనుమతుల జారీ, జనన%-%మరణ ధృవపత్రాల జారీ, భూముల నియమిత పద్ధతిలో నమోదు, భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు, ప్రకటనల నియంత్రణ, పన్నుల వసూళ్లు, కోర్టు వ్యవహారాలు, కొత్త సంఘాల ఏర్పాటు, లక్ష్యాల సాధన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.అలాగే వీధి వ్యాపారుల నియంత్రణ విధానం, ఆస్తి పన్నుల వసూళ్లు, పన్ను నమోదు లేని మరియు తక్కువగా నమోదైన ఆస్తులపై పన్ను విధింపు, భూసమాచార ధృవీకరణ పనులు, అభివృద్ధి విభాగానికి సంబంధించిన పనుల పురోగతి, కొత్త పనుల ప్రతిపాదనలు, వీధి దీపాల మరమ్మతులు, సంరక్షణ తదితర అంశాలను కూడా సమీక్షించారు.వనమహోత్సవం సందర్భంగా లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటడం, వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేయకూడదని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పన్నుల వసూళ్లలో, పారిశుద్ధ్యంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపరాదని హెచ్చరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన పరిసరాలను కల్పించడం, పన్నుల వసూళ్లలో పూర్తి పారదర్శకత పాటించడం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రజా సేవల పట్ల నిబద్ధతతో పని చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని వారు అన్నారు.

# మంత్రి అడ్లూరిని దూషించిన పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో.ఎమ్మార్పీఎస్ టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అసభ్య పదజాలంతో దూషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని అవమానించేలా పొన్నం అహంకారంగా మాట్లాడడం సరికాదన్నారు 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఒక దళిత మంత్రిని అవమానించేలా మాట్లాడినప్పుడు మంత్రి వివేక్ కనీసం స్పందించలేదంటే చాలా బాధాకరమని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్. జిల్లా కార్యదర్శి గొల్లపల్లి నర్సయ్య. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిపెల్లి పోశయ్య. మీసాల పోశెట్టి.చిట్యాల అంజయ్య.మల్యాల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

న్యాయవ్యవస్థ గౌరవానికి విఘాతం కలిగించే చర్య నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిబాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ షాద్ నగర్. ప్రజా గొంతుక హైదరాబాద్:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై కోర్టు హాలులో జరిగిన దాడి ప్రయత్నాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సంఘటన దేశ ప్రజాస్వామ్య విలువలకు, న్యాయవ్యవస్థ గౌరవానికి విఘాతం కలిగించే అత్యంత దుర్మార్గమైన చర్యగా పార్టీ పేర్కొంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, "న్యాయవ్యవస్థ స్వతంత్రతను, భద్రతను కాపాడటం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కర్తవ్యమని" అన్నారు. ఘటనపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ"సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్టే. ఇది న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీయాలన్న కుట్ర ప్రయత్నం. అలాంటి చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. న్యాయవ్యవస్థ భద్రతకు, రాజ్యాంగ పరిరక్షణకు మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము," అన్నారు.అలాగే ఆయన మరింతగా మాట్లాడుతూ"ఈ సంఘటనను రాజకీయ కోణంలోకి లాగడం అత్యంత దురుద్దేశపూరిత చర్య. బీజేపీ ఎప్పటికీ న్యాయవ్యవస్థ స్వతంత్రతను గౌరవిస్తుంది.న్యాయమూర్తుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తగిన చర్యలు ప్రారంభించింది," అని తెలిపారు.బీజేపీ వర్గాలు ఈ సంఘటనను ఖండిస్తూ, దేశ న్యాయవ్యవస్థ పట్ల తమ పూర్తి మద్దతును ప్రకటించాయి.




# భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్'పై జరిగిన దాడిఅమానుషం



మేకల రమేష్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు భారత ప్రధాన న్యాయమూర్తి సిజెఐ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడి అమానుషమని ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దారుణమైన దాడి అని న్యాయవ్యవస్థ గౌరవం కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. హింస బెదిరింపులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని మతోన్మాదం పరాకాష్టకు చేరిందనడానికి ఈ ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి దాడులపై ప్రజలు ఏకగ్రీవంగా ఖండించాలని దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోషణమాసంగర్భిణీస్త్రీలుచిన్నపిల్లలు కూరగాయలు పోషక విలువలు

ఎక్కువగా ఉంటాయి అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/7.మల్లెలమడుగు -3 అంగన్వాడీ కేంద్రం నందు 1. స్థానికంగా లభించే ధన్యములు, చిరుధాన్యములు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అనుబంధ ఆహార ప్రదర్శన ఏర్పాటు చేయడం. 2. ప్రాంతీయంగా పండే కూరగాయలు, పెరటి తోటలు పెంచడానికి అవగాహన కార్యక్రమం 3. మూడవ త్రైమాసికంలో ఉన్న



గర్భిణీ మహిళకోసం %a%అంగన్వాడీ టీచర్లు కలిసి గృహ సందర్శనం చేయడం వంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మల్లెల మడుగు ఎస్సీ కాలనీ పెద్ద కాలవ వద్ద కూరగాయలు తినిబండరాలు వాడడం వల్ల పోషక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళలు పిల్లలు ప్రతి ఒక్కరూ విచ్చేశారు పదం దీపిక ఆధ్వర్యంలో నిర్వహించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం08 అక్టోబర్2025

## న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగున్నీ కఠినంగా శిక్షించాలి.



బోయ రాములు.జిల్లా అధ్యక్షులుఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం. చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్: భారత న్యాయ వ్యవస్థకు గుండెకాయ లాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ గవాయిపై రాకేష్ కిషోర్ అనే దుండగుడు దాడికి ప్రయత్నించడం క్షేమించారాని నేరంగా భావించి అట్టి దుండగులను కఠినమైన శిక్ష విధించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు డిమాండ్ చేశారు. ఇలా దాడికి ప్రయత్నించడం భారత రాజ్యాంగాన్ని, న్యాయ వ్యవస్థను కించపరచడానికి కుట్ర పన్నట్టుగా భావించాల్సి వస్తుందని తెలియజేశారు . ఇట్లాంటి దుశ్చర్య యావత్ భారతదేశ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాలను కించపరిచినట్లుగా భావించాల్సి ఉంటుందని కాబట్టి వెంటనే ఆ దుండగుని పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.



## ట్రాఫిక్ నీ నియంత్రించాలి పార్కింగ్ స్థలాలు కేటాయించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విపరీతంగా పెరుగుతున్న ట్రాఫిక్ ను తక్షణమే నియంత్రించాలని ఫుట్ పాత్ల పై ఆక్రమణలను తొలగించాలని పార్కింగ్ స్థలాలను కేటాయించాలని విపరీతంగా ప్రజలపై ట్రాఫిక్ పోలీసులు వేస్తున్న ఛలాన్ల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు సీపీఐ ఆధ్వర్యంలో శ్రీదేవి ఆసుపత్రి సెంటర్ లో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ అధికారులు ట్రాఫిక్ పై ప్రత్యేకదృష్టి సాధించి రోడ్ల పై నిలుపుతున్న వాహనాలను తొలిగించాలని తీవ్రంగా పెరిగిన ట్రాఫిక్ పార్కింగ్ స్థలము లేక రోడ్ల పై అడ్డంగా పెడుతూ ఫుటపాత్ లను ఆక్రమిస్తూ ఎటు వైపు వెళ్లాల్సి వచ్చిన తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తుందని సలాం అవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, రైతు బజార్లు, పార్కింగ్ స్థలాలు లేక ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. అసలు వారికి అనుమతి ఎవరు ఇస్తున్నారు, అధికారులు ఏం చేస్తున్నారు. సెల్లార్లు పెట్టుకున్న అది కేవలం వారి షాపుల కోసం సామాన్లు పెట్టుకోవడానికి ఉపయోగిస్తున్నారు. పార్కింగ్ కోసం ఉండాల్సిన స్థలం వుండటం లేదు 2టౌన్ ఏరియా కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంభశివరెడ్డి, మాట్లాడుతూ కేవలం నిరుపేదలు బైకులకు ఛలాన కొట్టడం ఒకటే పనిగా పెట్టుకొని అసలు ట్రాఫిక్ నీ అంతరాయం కలిగించే వారిపై దృష్టిపెట్టడం మానేశారని ప్రధాన సెంటర్లలో ఎందుకు పార్కింగ్ స్థలాలు కేటాయించలేదని అదే విధంగా సీపీఐ ఖమ్మం నగరంలో ఫుడ్ బ్రిడ్జిలను నిర్మించాలని గతం నుండి డిమాండ్ చేస్తూ వస్తుందనీ పార్కింగ్ లేని భావనల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జ్వాల. నర్సింహరావు,మంద వెంకటేశ్వర్లు, షేక్.చానా,యన్.కుమార్,డి.శేఖర్ నాయక్,కె.సతీష్ రెడ్డి,షేక్.మీర,డి.రవి, డి.నాగ,యం.డి.రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.




## సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల దాడిని ఖండించండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/7ఏఐఎస్ఎఫ్ సహాయ జిల్లా కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి అశ్వాపురం మండలం, భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును కలచివేస్తున్న పరిణామం ఇది. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. గవాయ్ గారిపై జరిగిన దాడిని ఖండించండి,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి ఈరోజు జరిగిన ఏఐఎస్ఎఫ్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తుంది.ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ గారిపైన మాత్రమే కాదు భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా మేము భావిస్తున్నాము తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగు

## శ్రీ గురు పీఠంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 7 : మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ గురు పీఠం లో శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా దేవాలయాలలో పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్న వితరణ కార్యక్రమాన్ని శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అన్న వితరణ కార్యక్రమంలో గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి, స్వరాజలక్ష్మి, ట్రస్ట్ సేవకులు కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## చర్మ కార్మికులకు సంబంధించిన

### లిడ్ క్యాప్ స్థలంలో లెదర్ పార్కు నిర్మించాలి.




మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ లో ఉన్నటువంటి మడుపల్లి తాళ్లూరు మార్గం మధ్యలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 701 లో 28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని లెదర్ పార్కు కోసం 2002లో అప్పటి ఉమ్మడి ఏపీ ఆంధ్ర ప్రభుత్వం కేటాయించింది. సర్వే అనంతరం 2003లో లిడ్ క్యాప్ కు స్థలం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పటి జిల్లా కలెక్టర్ అరవింద కుమార్ ఆదేశాల మేరకు సంఘ సభ్యుల వాటా ధనముగా బ్యాంకు ఖాతాలో 15 లక్షలు జమ చేశారు.జిల్లా పరిశ్రమల శాఖలో అంబేద్కర్ లెదర్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. లెదర్ పార్కు సహకారం అయితే మధిర మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో చర్మ కార్మికులకు చెప్పులు కుట్టే చర్మ కార్మికులకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి.గతంలో కూడా సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా చర్మ కార్మికులను ప్రభుత్వం గుర్తించి లిడ్ క్యాంప్ స్థలంలో లెదర్ పార్క్ నిర్మించాలని మేకల రాజా మాదిగ పత్రికా ప్రకటనలో తెలియజేశారు

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు- నామినేషన్ల స్వీకరణ కు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.మండలాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహానానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 7)ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు గడ్డపై బిజెపి జెండా ఎగురవేయాలి



డాక్టర్ మనోహర్ రెడ్డి చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండలములో రిక్కల సతిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు మునుగోడు నియోజకవర్గం స్థానిక సంస్థల సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ జి మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు డాక్టర్ జి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో ఏడు జడ్పిటిసి 7 ఎంపీపీ 72 ఎంపీటీసీలకు పోటీ చేయడానికి అభ్యర్థులను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మునుగోడు మండలం నుండి భారతీయ జనతా పార్టీలోకి భీంస కృష్ణ సాఫ్ట్వేర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి యాదవ కుల సంఘ అధ్యక్షులని పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది.ఈ ఎలక్షన్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఇంటింటా ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలో ముందుండి ప్రతి ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీ నాయకులను గెలిపించుకునే దిశగా పయనించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాగ చంద్రశేఖర్ రెడ్డి భాచనగోని దేవేందర్ బిక్షం గౌడ్ అశోక్ కదారి కల్పన సుర్వీ రాజు గౌడ్ పందుల సత్య గౌడ్ పెంబల జానయ్య రావుల ఎల్లప్ప రాజేందర్ నాయక్ ఆంజనేయులు పాలకూర్ల జంగయ్య గౌడ్ గుజుల సురేందర్ రెడ్డి భవనం మధుసూదన్ రెడ్డి రమణ గోని శంకర్ ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ చినూకని మల్లేష్ యాదవ్ పోతురాజు సాయిలు దుర్గ కృష్ణ గాయత్రి రమేష్ గౌడ్ సిల్వర్ దుర్గయ్య అశోక్ దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ గెలుపే లక్ష్యంగా పిలుపునిచ్చిన

### మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం  ఓదెల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలపరచడం, ప్రజల మన్ననలు పొందడం ద్వారా అత్యధిక ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలను గెలుచుకుని రాష్ట్ర పార్టీకి కానుకగా అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికే ఓదెల మండల ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పని చేస్తే భారీ విజయం సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సారంగం, మెడుదుల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, యాసం ప్రదీప్, కార్యదర్శులు కొత్త శ్రీనివాసరెడ్డి, అది సతీష్, బోడోగుంట సతీష్, బూత్ అధ్యక్షులు కొండిల సాయి, సత్యనారాయణ, శంకరయ్య, గోపాల్ రెడ్డి, బేరం తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.




## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి -

### అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం  మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు.మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని  అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి , కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 7) వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు.మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు అవకాశం కల్పిస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



జడ్పిటిసి అభ్యర్థి  మంతెన సమ్మయ్య  ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండలనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన సమ్మన్న.  ఈసారి స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేయుటకు నిశ్చయించుకున్నాడు. ఈ సందర్భంగా మంతెన సమ్మయ్య మాట్లాడుతూ...సుమారు 8 సంవత్సరాలనుండి పాత్రికేయునిగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ భీమారం మండల ప్రజల సమస్యల ను అనునిత్యం అధికారులకు చేరావేసి అలాగే ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడడం తన బాధ్యతగా తీసుకోవడం గొప్పతనంగా భావించి  పలు సమస్యలపై పత్రిక లో  వార్తల రూపంగా  అధికారులను  నేరుగా సంప్రదించి పనులు చేయించిన మంతెన సమ్మన్న  ప్రజలకు ఒక నమ్మకాన్ని, ఒక భరోసాను కలిగించడం విశేషం.గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో అయితే  పలు కథనాలు రాయడం తో  పలుమార్లు బెదిరింపులు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వెనుకడుగు వేసేది లేదనట్టు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఆత్మ స్థైర్యం తో నిలబడి ఎక్కడ ప్రలోబాలకు లొంగకుండా ప్రజల సమస్యలే తన సమస్యలు గా భావించి మండలం లోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.గత మాజీ ఎమ్మెల్యే పై చెన్నూర్ నియోజకవర్గం లో ఆ రోజుల్లో జరుగుతున్న అక్రమాలకు, అరాచకాలకు  చరమగీతం పాడాలని తనవంతుగా  ఏకంగా ఒక టీవీ ఛానల్ లోనే  తన గొంతును వినిపించడం అప్పట్లో పెను సంచలనం అయింది. దానితో  కేసులని  ఫోన్ లలో బెదిరింపులు వచ్చిన పట్టించుకోలేదు. అప్పటి నుండి అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ పరంగా ఎమ్మెల్యే అభ్యర్థి ని సైతం వెంటేసుకోని చెన్నూర్ నియోజకవర్గం మొత్తం ప్రచారం చేసుకుంటూ పల్లె పల్లెలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని  పెద్ద వేదికల ద్వారా గొంతును వినిపించడం జరిగింది.ఆ సమయంలో కుటుంబం సైతం అనారోగ్యంతో 45 రోజులు ఆసుపత్రిలో పాలైనా గుండెను బండ రాయి చేసుకొని ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రములో  చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని నిరంతరం అందరితో సంప్రదింపులు చేయడం మాత్రం ఆపలేదు.తీరా! ఎలక్షన్ కి ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఆర్ ఎస్ పార్టీలోకి వెళ్లిన నమ్ముకున్న సిద్ధాంతం కోసం దేనికి ఆశపడకుండా ఎవరు వచ్చిన నన్ను గుర్తించక పోతారా.అని ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ లోనే ఉండడం ప్రజలతో  యువకులతో ఎప్పటికప్పుడు వారితో  బిడ్డగా  తమ్మునిగా అన్నగా ఉంటు పరోక్షంగా ప్రత్యక్షంగా ఆణువణువూలో వెన్నంటే ఉంటు సమ్మన్న కు సమస్య చెప్తే తప్పకుండా పరిష్కారం చేస్తాడు.  అనే దృడమైన నమ్మకం బలమైన ప్రజా గొంతుకగా పేరు తెచ్చుకున్నాడు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రములో స్థానిక ఎన్నికలకు సర్కార్ పచ్చ జెండా ఉపడంతో ఆశ చిగురించింది.దీనితో భీమారం మండలం ఎస్ సి జెడ్పిటిసి రావడం సంతోషంగా ఉందని  భీమారం మండల ప్రజలకు సేవ చేయడానికి మరింత నాకు ఆయుధం అవుతుందని కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రి గడ్డం. వివేక్ వెంకటస్వామి అవకాశం కలిపించాలని ఒక దళిత మాదిగ జాతి బిడ్డగా కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా చేతులు జోడించి కోరుకుంటున్నాను.అలాగే భీమారం మండల ప్రజలు అవకాశం కలిపిస్తే జెడ్పిటిసిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మండల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరితో కలిసి అన్ని రంగాల్లో ముందుకు తెచ్చే విధంగా ముఖ్యంగా యువతకు అన్నిరకాల శాయశక్తుల కృషి చేస్తానని అందరూ నాపై దయవుంచి నాకు ఒక అవకాశం ఇచ్చినన్ను ఆశీర్వదిస్తూ దీవించాలని కోరడం జరిగింది.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ గీతకి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాల సంఘంమాసశేఖర్



ఉప్పల్ /ప్రజా గొంతుక ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకనగర్ డివిజన్ నందు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మన ఉప్పల్ శాసన సభ్యులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డిని అలాగే స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ని చిలకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాసశేఖరూ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలియచేసి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ గారిని శాలువాతో సత్కరించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో చిలుక నగర్ మాల సంక్షేమ సంఘంప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు కొంద్ర రాములు, పడిగం రాంనర్సయ్య, దేవుళ్ళ పురషోతం ,పోశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

భీమారం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:మండల కేంద్రంలో వాల్మీకి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రంగంపల్లి లోని వీ హబ్ ను తనిఖీ చేసిన..కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,



పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీ-హబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.  ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రాంతంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, దుర్గయ్య పల్లి లోని అప్పర్ ప్రైమరీ స్కూల్, గాంధీ పార్క్ వద్ద ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,  జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో చేపట్టిన కాంపౌండ్ వాల్, భవన నిర్మాణ  పనులను  పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన వస్తువుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పంచాయతి అధికారులను సూచించారు. దుర్గయ్యపల్లి, గాంధీ పార్క్ పాఠశాల అభివృద్ధి కోసం అందించిన ప్రతిపాదనలను పరిశీలించిన కలెక్టర్ అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఈ అప్పల్ నాయుడు, ఏఈ నరేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ప్రజగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 7)జిల్లా పోలీస్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణమంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారుమహర్షి వాల్మీకి గారు తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు గారి బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణమార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ




ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు.మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని  తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని జిల్లా ఎస్పీ  సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ , డీఎస్పీలు సుభాష్ చంద్ర బోస్, రంగనాయక్, సీఐలు మధుసూదన్ గౌడ్, సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్ , ఏఓ మణి, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం08 అక్టోబర్2025

# హిందూ ధర్మ పరిరక్షణకు యువత ముందుకు రావాలి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం డా, మామిడాల ఇస్తారినెక్కొండ పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రూట్ మార్చ్ నిర్వహించారు ఆర్ ఎస్ ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న శతాబ్ది కార్యక్రమాల్లో భాగంగా ఈ పథసంచలన్ రూట్ మార్చ్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారుమహేశ్వర గార్డెన్స్ నుండి ప్రారంభమయిన ఆర్ ఎస్ ఎస్ రూట్ మార్చ్ అంబేద్కర్ సెంటర్ తెలంగాణ తల్లి సెంటర్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ వరంగల్ విభాగ్ జాయింట్ సెక్రటరీ డా మామిడాల ఇస్తారి మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా స్వయం సేవకులు అన్ని చోట్ల రూట్ మార్చ్ చేస్తున్నారని సమాజ సేవలో ఆర్ ఎస్ ఎస్ ముందంజలో ఉండి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద స్వచంద సంస్థగా పేరుగాంచిందని అన్నారు హిందూ ధర్మంపై దాడులు జరుగుతున్న సమయాల్లో సంఘ స్వయం సేవకులు ముందుండి దేశం కొరకు అనేక సందర్భాల్లో పని చేశారని, హిందువులను సంఘటన పరచడానికి ఆర్ ఎస్ ఎస్ శక్తి నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారునెక్కొండ పట్టణంలో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ పథసంచలన్నెక్కొండ పట్టణంలో మంగళవారం ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవకులు నిర్వహించిన పథసంచలన్ కవాతు పట్టణ వాసులను విశేషంగా ఆకర్షించింది సంగెం, పర్వతగిరి నెక్కొండ ప్రాంతాల నుండి స్వయంసేవకులు పాల్గొన్నారు మహేశ్వర గార్డెన్ నుండి ప్రారంభమైన కవాతు అంబేద్కర్ సెంటర్ , హై స్కూల్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం నిర్వహించారు ఈ రూట్ మార్చ్ వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ కవాతు నడుస్తుండగా మధ్యలో పూలతో అలంకరించిన జీవుపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతోపాటు భగవద్వజాన్ని కాషాయ జెండా ఉంచి వెనక పూర్తి గణవేష యూనిఫామ్ ధరించిన స్వయంసేవకులు ఒక క్రమ పద్ధతిలో, లయబద్ధంగా కవాతు చేస్తూ నడుస్తున్న తీరు చూపర్లను ఆకట్టుకుంది దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవాద్వజంపై పూలు చల్లుతూ మంగళహారతి పట్టారుఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు డాక్టర్ మామిడాల ఇస్తారి, గడ్డం సురేందర్, చెంగల రాజు విష్ణు నెకొండ ఖండ సహ కార్యవాహ ఇంద్రసేనారెడ్డి, రాము, నాయిని అశోక్, కొమరవెల్లి సతీష్, రాజగోపాల్ మరియు 200 పైగా గణవేషధారి స్వయంసేవకులు పథ సంచలనంలో పాల్గొన్నారు

# ఆపద్బాంధవి అపర సంజీవిని



షేక్ సలీం ప్రోగ్రామ్ మేనేజర్ ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ ఆపద సమయంలో అందరి నోటా వెలువడే మాట '108'కి –ఫోన్ చేయండని, పిలుపు అందుకున్న వెంటనే మారుమూల ప్రాంతానికి సైతం 15 నిమిషాల్లోనే చేరుకుంటుంది. ఇలా ఎంతోమంది ప్రాణాలు కాపాడిన ఈ వాహనం 'సంజీవిని'గా పేరు తెచ్చుకుంది ప్రస్తుతం 26 వాహనాలు ఉన్నాయి ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భవతులను సరైన సమయంలో ఆస్పత్రికి చేర్చలేక పోవడంతో ఎంతో –మంది ప్రాణాలు కోల్పోయారు. చూరుమూల గ్రామాల పేద ప్రజలు వాహనాన్ని సమకూర్చుకునే ఆర్థిక స్తోమత లేక, వాహనాలు అందుబాటులో లేక కళ్లెదుటే ప్రాణాలు పోతూ ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయేవారు.ప్రమాదం జరిగిన వెంటనే 108 టోల్డ్ నెంబరుకు ఫోన్ చేస్తే మారుమూల పల్లెకు సైతం అంబులెన్స్ వెంటనే చేరుకుంటుంది. కాల్ సెంటర్లోని డాక్టరుకు రోగి పరిస్థితిని వివరిస్తూ సిబ్బంది ప్రధను చికిత్స చేస్తారు. వారి సూచనల మేరకు మందులు ఇస్తూ రోగి ప్రాణాన్ని కాపాడతారు. ఈ క్రమంలోనే బాధితుడిని సమీపంలోని ఆస్పత్రికి చేరుస్తారు. సేవలు ఉపయోగించుకోవడం ఎలా.ప్రమాదం జరిగిన వెంటనే 108కు ఫోన్ చేస్తే హైదరాబాదులోని కాల్ సెంటర్ కు సమాచారం వెళ్తుంది. వారు ప్రమాద వివరాలు నమోదు చేసుకుంటారు. ప్రమాద ప్రాంతానికి దగ్గరలో ఉన్న సిబ్బందికి తెలుస్తుంది.108 వాహనంలో ఎమర్జెన్సీ కిట్ ఉంటుంది. బీపీ ఆపరేటర్, పల్స్ ఆక్సి మీటర్, నెబిలైజర్, వెంటిలేటర్, మందు తాగినప్పుడు కక్కించే యంత్రం (సక్షన్ ఆపరేటర్), కట్టర్స్, గ్లోజెస్, ఫైర్ పూ, రక్షణకు సంబంధించిన అన్ని సదుపాయా లుంటాయి. అలాగే ఒక ఈఎంటి (వైద్య సేవలు అందించే వారు) వాహనం వెంటే ఉంటారు.24 గంటలూ అందుబాటులో ప్రతి మండలానికి ఒక వాహనం 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో మొత్తం 50మంది పైలట్లు,55ఇఎంటీలు ఉన్నారు. హెల్త్ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సహకరిస్తే ఇంకా మెరుగైన వైద్య సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ సలీం ఉమ్మడి నల్గొండ ప్రోగ్రామ్ మేనేజర్ మాట్లాడుతూ నల్గొండ, సూర్యాపేట, జనగం, యాదాద్రి భువనగిరి, జిల్లాలో మేము 108 సిబ్బంది యొక్క విధులను పర్యవేక్షిస్తూ సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు సకాలంలో క్షతగాత్రుల వద్దకు చేరి సేవలు అందించే విధంగా కొత్త టెక్నాలజీ ఉపయోగించడం అదేవిధంగా సిబ్బందికి పలు రకాల కేసులకు సంబంధించిన చికిత్స చేయు విధంగా పునఃశిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ 108 అత్యవసర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాను మేము మరియు మా సిబ్బంది 24/7 మీ అత్యవసర సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటామని అన్నారు.






# ఆశ సమావేశాల్లో కీటక జనిత వ్యాధులపై అవగాహన..

## వైద్య అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ మండలం రాగినేడు, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశ సమావేశాల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ పాల్గొన్నారు. ఈ నెల టాపిక్గా కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి, ఆశలు కనీసం 30 గృహాలను సందర్శించి దోమల లార్వా నిల్వలను గుర్తించి తొలగించాలని సూచించారు. వాడని నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, జ్వరాల సర్వేలు చేయాలని తెలిపారు.గర్భిణీ స్త్రీలను 3 నెలల్లోపు నమోదు చేసి, తొలి రెండు పరీక్షలు పిహెచ్సీల్లో, 3,4వ పరీక్షలు సమీప కమ్యూనిటీ లేదా ప్రసూతి ఆసుపత్రులలో చేయించాలన్నారు. రవాణా కోసం 102 వాహన సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలని, ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు క్షయ వ్యాధిగ్రస్తులు మందులు సక్రమంగా వాడేలా చూడాలని సూచించారు. తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలున్న వారికి తెమడ పరీక్షలు చేయించాలన్నారు. ఆశలు సేవా దృక్పథంతో ఆరోగ్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, వైద్యాధికారులు డా. శ్రవణ్ కుమార్, డా. ఉదయ్, ఆశ నోడల్ సూపర్వైజర్లు, ఎ.ఎన్.ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

# ఎన్నికల బహిష్కరణ దిశగా పెద్దఎల్లాపురం గ్రామం

ప్రజా గొంతుక /న్యూస్ /గంగారం రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వ్షన్లు ఖరారయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో సైతం జారీ చేసింది. గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామపంచాయతీ నందు1364 ఓట్ల గాను పెద్దఎల్లాపురం గ్రామం నందు 450 ఓట్లు ఉన్నాయి నాలుగు వార్డులు ఈ గ్రామానికి ఉన్నప్పటికీ ఒక్క వార్డులో రిజర్వేషన్ రాకపోవడంతో గ్రామంలోని ప్రజలందరూ ఓట్లని బహిష్కరిస్తున్నట్టు తీర్మానం చేసుకున్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యను బట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి కానీ మమ్మల్ని ఓటు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నారని ఇకనైనా మాకు ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతి నిధులుగా ఎన్నికయ్యే అవకాశాలు కల్పించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన పెద్దఎల్లాపురం గ్రామస్తులు





# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించిన.....

ఎస్ డి ఎల్ విజయ్ దళపతి ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఎస్ డి ఎల్ విజయ్ దళపతి తీవ్రంగా ఖండించాడు ఈ దాడి భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు జస్టిస్ గవాయి ధైర్యవంతమైన స్పందన ఇతర న్యాయమూర్తులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు న్యాయమూర్తి పై జరిగిన ఈ దాడిని భారతదేశ ప్రజల మొత్తం ఖండించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిసిన



నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదం అందజేత ప్రజా గొంతుక రాజేంద్రనగర్:నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిరంతర శ్రామికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను మైలార్దేవ్పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తెల్లవారుజామున యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్కు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, అభివృద్ధి, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్చం యాదయ్య మృతి



చౌటుప్పల్బీ (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్చం యాదయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు,మంగళవారం ఉదయం వారీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుపల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మూగదాల రమేష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతల సాయిలు బోడిగే బాలకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు చెరుకు లింగస్వామి గౌడ్ గోశిక రవి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా కుంచం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణమునకు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సామాజిక సేవకులు, జాతీయవాది, ఆధ్యాత్మికులు శ్రీమాన్ కుంచం కృష్ణారావును బిజెపి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుంచం కృష్ణారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యత ఇచ్చిన జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జి శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసి మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. నాకు ఈ పదవి రావడానికి నాపై విశ్వాసంతో సహకరించిన బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, బిజెపి రాష్ట్ర నాయకులు సన్నీ ఉదయ ప్రతాప్ బిజెపి జిల్లా సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు మంద పాపారావు మద్దినేని వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలియజేశారు.

బుధవారం08 అక్టోబర్2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కొమురం భీమ్ 85వ వర్ధంతి వేడుకలు



భీమారం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండల కేంద్రంలోని ఆదివాసి నాయకుడు సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ మరియు ఆదివాసి హక్కులకై పోరాడిన గోండు వీరుడు కొమురం భీం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం పోరాడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి ఆదివాసులకై తన ప్రాణాలు అర్పించిన వీరుడు మరియు అమరుడు ఆదివాసుల ఆరాధ్య దైవమైన కొమరం భీమ్ 85 వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపినారు. ఈ కార్యక్రమంలో నాయక పోడు సంఘం నాయకులు తైనేని రవి, రొడ్డ శ్రీనివాస్, మారినే లచ్చన్న, పూజారి కృష్ణమూర్తి, పళ్ళ బుచ్చయ్య, పిట్ట లక్ష్మీనారాయణ, మనుబోతుల కుమార్, పెద్ద స్వరూప, మేకల రజిత, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలం లో చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన



జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించరు ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి సామల రాజేశం మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ అనేది ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098 సున్నా నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికల సమస్యలపై పనిచేస్తుందని చెప్పరు అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం 2006, ఫోక్సో చట్ట 2012 బాల కార్మికుల నిషేధ చట్టం 1986 చట్టాలపై అవగాహన కల్పించరు చైల్డ్ హెల్ప్లైన్ జాతీయస్థాయిలో 24 గంటలు అంబాటులో ఉండి పిల్లల రక్షణ మరియు సంరక్షణ కొరకు పని చేయడం అమ్మాయిలకు 18 సంవత్సరాలు పైబడిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత పెళ్లి చేయాలని సూచించరు ఒకవేళ తక్కువ వయసు ఉన్నటువంటి పిల్లలకి పెళ్లి చేసినట్లయితే శారీరక సమస్యలు మానసిక సమస్యలు వస్తాయని అందువల్ల బాల్య వివాహాలు చేయరాదని చెప్పరు పిల్లలను చట్ట ప్రకారం దత్తాత్త తీసుకోవాలని తెలిపారు.తధానంతరం బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయటం జరిగింది.ఈకార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది డాక్టర్ హెల్త్ సూపర్వైజర్ ఏ ఎన్ ఏం లు ఆశ లు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ పటేల్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్,రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు.హైదరాబాద్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈమేరకు మోహన్ పటేల్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నారాయణగిరి గ్రామంలో విషాదం

- ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్యప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన రైతు దేవరుప్పుల బిక్షపతి (42) ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలతో మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వివరాల ప్రకారం, బిక్షపతి తండ్రి వెంకటమల్లు, కులం కుమ్మరి. ఆయన నారాయణగిరి గ్రామంలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. వ్యవసాయంలో భారీ ఖర్చులు, గత నాలుగు నెలలుగా అనారోగ్యంతో చికిత్సకు ఖర్చు పెరగడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ కారణంగా అక్టోబర్ 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిన బిక్షపతి, రాత్రి 8 గంటలకు వారి వ్యవసాయ బావి పక్కన మెదుగు చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు గుర్తించారు.ఈ ఘటనపై మృతుడి భార్య దేవరుప్పుల శ్రీలత (38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు....



# ఆదివాసీ కొమరం భీం వర్ధంతి వేడుకలు...

-ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 ( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొమరం వర్ధంతి ని పురస్కరించు కొని ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి రాజులకు వ్యతిరేకంగా పోరాడిన గోండు గిరిజన ఉద్యమ నాయకుడు. ఇతడు అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా లోని సంకేపల్లిలో 1901లో జన్మించారు. జల్ జంగల్ జమిన్ 'భూమి అడవి నీరు'మాదే అనే నినాదంతో ఉద్య మించి వీరమరణం పొందాడు. 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీం నైజాం సర్కారు గుండెల్లో సింహస్వప్నంగా మారిన పోరాటయోధుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లా కు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గా పేరు పెట్టారు. అని సందేశమిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో:కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు, మరియు అధ్యాపక బృందం శ్రీదేవి, నేనావత్ లాల్ ,అయేషా, రాఘవేంద్ర, జయరాజు, మహేష్, భరత్, సుప్రజ,నాన్ టీచింగ్ సిబ్బందిగోపాల్,మోహన్,నర్సింహులు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

# మధిర ఉత్తమ మున్సిపాలిటీలో చెత్త సమస్య..



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో గత కొన్ని వారాలుగా చెత్తను స్వీకరించబడడంతో వీధులన్నీ చెత్తమయంతో దుర్గంధ భరితంగా కంపు కొడుతున్నాయి. మున్సిపాలిటీలోని పలు వార్డులోని ప్రజలు పారిశుధ్యం లోపించడం వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు.ఒకటో వార్డు చెత్త నందు చెత్త డ్రైనేజీ సమస్య, పారిశుధ్యం లోపించడం వల్ల అనేకమంది డెంగ్యూతో బాధపడుతూ ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అటువైద్య శాఖ నుండి తూతూ మంత్రంగా ఉచిత క్యాంపులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు మున్సిపాలిటీ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడడం లేదు. మధిర పట్టణ నడి ఒడ్డు రామనాథం హాస్పిటల్ గర్ల్స్ హై స్కూల్ తదితర ప్రాంతాల్లో గత కొన్ని వారాలగా చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తీసివేయకపోవడం వల్ల వీధుల వెంట పేరుకుపోయి దుర్గంధ భరితంగా మారాయి.. గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఈ దుర్గంధ భరితమైన గాలిని పీల్చుకోవడం వల్ల అనారోగ్య పాలవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మధిర మున్సిపాలిటీ అధికారులు ఎప్పటికైనా స్పందించి మధిర మున్సిపాలిటీలో పలు వీధుల్లో పేరకపోయిన చెత్తను వెంటనే తొలగించే ప్రజల ఆరోగ్యాన్ని రక్షించవలసిందిగా కోరుతున్నారు.

# భారత న్యాయ చరిత్రలోచీకటి రోజు బీఎస్పీ నేతల విమర్శలు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని పెద్దపల్లి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజని,భారత రాజ్యాంగం,న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని అన్నారు.దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ,ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు.దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ఆకాంక్షించారు.దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలి. "ఎంపీడీవో ఎస్ రామ్మోహన్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:07:: మద్దూరు న్యూస్:: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మరియు అనుసరించవలసిన నియమ నిబంధనల గురించి మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సంబంధిత అన్ని గ్రామాల రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు, స్థానిక సంస్థల ఎన్నికలపై వారికి పలు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఎన్నికల నిర్వహణ, కోడ్ అమలు, పార్టీల ఖర్చుల వివరాలను ఎంపిడిఓ ఎస్ రామ్మోహన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎండి రహీం, జోనల్ ఆఫీసర్లు రామకృష్ణ, వరదరాజులు, మండల పంచాయతీ అధికారి జి వెంకటేశ్వర్లు, ఏ.ఎస్.ఐ సదాశివరావు, అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం, మరియు గుండెగోని మల్లేశం, శేఖర్ రెడ్డి, బండి బాలయ్య, చందు, సుంధరగిరి సత్యనారాయణ, ఎర్రబచ్చల గణేష్, అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసిన మకర తోరణం అందజేసిన, పెద్దపెల్లి జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు నీరటి శంకర్, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరమశివుడు, అభయాంజనేయ స్వామి ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే, ఎంతటి అసాధ్యమైన పని అయినప్పటికీ, సుసాధ్యం అవుతుందన్నారు.అలాగే దేవాలయాలకు సహాయం చేసేటప్పుడు కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి సుమన్,మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మేకల రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి, మహేందర్, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ ,పురం రమణ,బిజెపి నాయకులు వేగోళం శ్రీనివాస్ పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, తిరుపతి రెడ్డి, వలస నీలయ్య, ఆగండ్ల శంకర్,నాగమల్ల ప్రశాంత్, చొప్పరి రాజు, పూసాల అంజయ్య, వేగోళం మధుకర్, పూసాల రాజ్ కుమార్ నీరటి శంకర్ కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు నాయకులకు ప్రతి ఒక్కరికి, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుడుతోకలవెంకటరమణకుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ప్రజా గొంతుక న్యూస్/7రిధిలోని సదురుగౌతమిపురం యస్సి కాలనీవాసులు ఆత్మీయులు తోకల వెంకటరమణ.ఇటీవల అక్టోబర్బి2న ట్రాక్టర్ బోల్తాపడి అక్కడికక్కడే తుదిశ్వాస విడవడం, అలాగే పలువురు గాయాలతో వివిధ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు..నేడు మృతుడు వెంకటరమణ కుటుంబసభ్యులనుఆత్మీయంగా పరామర్శించి, వచ్చే ఆదివారం జరగబోయే “పెద్దకర్మలకు” తమవంతు సామాజిక బాధ్యతగా తోడ్పాటు కల్పిస్తామని భరోసా కల్పిస్తూరాబోయే 2బి3 రోజుల్లో గౌరవ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు సైతం ఈ కుటుంబాలను పరామర్శించనున్నారని తెలియజేసిన బూర్గంపహాడ్ గ్రామ కాంగ్రెస్ కమిటీ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు



## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి..

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్7//నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.మంగళవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీ టి సి సత్యం గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని సత్యనారాణ వ్రత తీర్థ ప్రసాదాలు స్వీకరించి సత్యం గౌడ్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ ఛైర్మెన్ నయీముద్దీన్,జగదీష్, సూరారం నర్సింలు, వినయ్,రాకేష్,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## న్యాయవాదుల విధుల బహిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య అని,. ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో న్యాయవాదులపై కూడా దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు . న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, ఓద్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, బొబ్బిలి శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## క్యూ ఆర్ కోడ్ స్కానర్లను అందజేసిన మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు వీధి వ్యాపారులకు స్కానర్లు పట్టణంలోని వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ అందజేశారు మంగళవారం బల్దియా కార్యాలయములో లోక కళ్యాణ్ మేళా లో భాగంగా నిర్వహించిన కార్యక్రమములో కమిషనర్ మాట్లాడారు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతు పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా , ప్రమాద బీమా , డిజిటల్ లావా దేవిలు వినియోగించుకోమని సూచించారు ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్ , ఎస్ . క్రాంతి కుమార్ , మెప్మా సి. ఓ స్వరూప ,ఆర్ పి లు అధిక సంఖ్యలో మహిళలు పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్ ,మౌనిక , తిరుపతి ,స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.



## మానవతను చాటిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య.

ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్/రిపోర్టర్ నూక రాందాసు కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బొడిగె కృష్ణ అనే తాపీ మేస్త్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో లేవలేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన బొడిగె కృష్ణ జీవనోపాధిని కోల్పోవడంతో ఆయన కుటుంబం బజారున పడింది. ఆర్థికంగా చితికిపోయిన వారి కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. తినడానికి తిండి లేక, చికిత్స నిమిత్తం డబ్బులు లేక కృష్ణ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. కృష్ణ కుటుంబం దీన స్థితిని గమనించిన ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య వెంటనే స్పందించారు. రెండు వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు బియ్యం, నూనె, పప్పు దినుసులు, ఇతర సామాగ్రిని మంగళవారం కృష్ణ కుటుంబానికి అందజేసి, తన మానవతను చాటుకున్నారు. ఈర్ల సమ్మయ్య తన దాతృత్వాన్ని చాటుతూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాడు. తానున్నానంటూ నిరుపేదలకు సాయం చేస్తున్నారు. గతంలో ఈర్ల సమ్మయ్య తన సతీమణి ఈర్ల సునీతతో కలిసి గిరిజన చెంచు తెగల కుటుంబాలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఎందరో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లు ఇతర పోషక పదార్థాలను అందించారు.చదువు మధ్యలో మానేసిన విద్యార్థుల్ని చైతన్య పరిచి వారి చదువు కొనగేలా చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కరోనా సమయంలో వ్యాధి బాధితులకు పండ్లు, మాస్కులు పంపిణీ చేశారు. మంచి మనసుతో మానవ సేవయే మాధవ సేవ అని భావిస్తూ సామాజిక సేవ చేస్తున్న ఈర్ల సమ్మయ్యను అందరూ అభినందిస్తున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవను ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో అంతులేని ఆత్మ సంతృప్తి మిగులుతుందన్నారు. కార్యక్రమంలో ఈర్ల సమ్మయ్య, ప్రముఖ పాత్రికేయుడు బెజ్జాల ప్రభాకర్, బోయిని సదయ్య, బొడిగె కృష్ణ వారి కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలలో సత్తా చాటుదాం..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు గణపురం బచ్చిరెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జిల్లా నాయకులు బచ్చిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కూడా ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులుగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తుచేయాలని తెలిపారు. పార్టీ బలపరిచే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పని చేయాలని బచ్చిరెడ్డికి సూచించారు. దానికి అనుగుణంగా బచ్చిరెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థుల గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



## చిన్న ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ గుడి వద్ద మహాఅన్నదానం..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం దసరా మహోత్సవంలో బాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో దర్శనమిచ్చిన.స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా ముగించుకున్న అనంతరం. మంగళవారం రోజు మహా అన్నదాన అత్యంత వైభవంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోకమిటి సభ్యులు రెడ్డి శ్రీనివాసరావు, మండలోజు వీరాచారి, రౌతు నరసింహారావు, పివి ఏజెన్సీస్ రవి,తంగళ్ళపల్లి శంకరాచారి, కోరం నాగరాజు. చర్ల మండల ప్రజలు భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా డీజీపీని కలిసిన హెూమ్ గార్డ్ ల సంక్షేమ సంఘం

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 7)సూర్యాపేట:తెలంగాణ రాష్ట్ర డిజిపిగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన బి, శివధర్ రెడ్డి ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన హెూంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హెూంగార్డుల సమస్యలు పరిష్కరించి వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం, అశోక్ కుమార్,జి, హరిబాబు జాయింట్ సెక్రెటరీ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అందించిన హ్యాండ్ బుక్ లను ఒకటికి రెండుసార్లు పూర్తి స్థాయిలో చదివి ఎన్నికల నిర్వహణలో తమ బాధ్యతలను పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో ఉన్న క్రిటికల్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓలు , తహసిల్దార్, స్థానిక పోలీస్ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో జరిగిన అంశాలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల సజావుగా గుర్తించాలని అన్నారు.గత ఎన్నికల సమయంలో 75% కంటే ఎక్కువ ఓటింగ్ ఒకే పార్టీ లేదా అభ్యర్థికి ఓట్లు పడినట్లయితే ఆ ప్రాంతాన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేయాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఎక్కడైనా ఎన్నికల బహిష్కరణ జరిగిందా ఇటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాల జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ మాదిగలను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. జగిత్యాల జిల్లా తహసిల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్ లోని “జూబ్లీహిల్స్” లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరుస్తూ మాట్లాడడని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు కాలయాపన చేయకుండా వెంటనే అడ్లూరి లక్ష్మణ్ ను అలాగే మాదిగలకు క్షమాపణ చెప్పాలి లేని ఏడేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, మాజీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమల రాజ్ కుమార్ హుమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం దుమల జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,జిల్లా నాయకులు నక్క సతీష్,దుమల గంగాధర్, , నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారపు దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్, గంగాధర మధుసూదన్, అర్బన్ మండల అధ్యక్షుడు బాబురావు గంగారం,బాపురపు వంశీ,ఎలగందుల మోహన్, లింగంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది..

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్7// సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.మంగళ వారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివం పేట మండలానికి చెందిన దుంపాలా శేఖర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60,000వేల రూపాయల చెక్కు చింత కాడి పోచమ్మకు మంజూరైన14,500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,నర్సాపూర్ మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, జగదీష్, సూరారం నర్సింలు, వినయ్ రాకేష్, ఆనంద్ కుమార్ జాన్ హైమద్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ని మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ మరియు ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటిస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, %ం% సిబ్బంది %ఒ% లేబర్ రూమ్ సిబ్బంది ని సన్మానం చేయడము జరిగింది.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా ఆల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగినాయి. ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగింది. గతం సరాసరి ఓపీ నెలకి 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730 కి చేరుకుంది. దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ, కంటికి సంబంధించిన ఓపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఓపీ లు రెట్టింపు మరియు కొన్ని విభాగాలలో మూడు రేట్లు పెరిగాయి. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారు. గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 12 మేజర్ 11 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 31 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో %జుచీ% మరియు డెంటల్ సర్జరీ లు నిర్వహించేవాళ్ళు కాదు. గత నెల 15 %జుచీ% ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారు. గతంలో రక్త పరీక్షలు నెలకు 15595 సరాసరి చేసేవారు కాగా ఈ నెల 31014 రక్త పరీక్షలు నిర్వహించారు. గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 897 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు జరిగేవి కావు. గత నెల 123 టిఫ్ఫా స్కానింగ్ లు నిర్వహించారు. గతంలో 2 డి ఎకో సేవలు ఉండేవి కావు, ఇప్పుడు గత నెలలో 164 2డి ఎకో లు చేయడం జరిగింది. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 126 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇట్టి ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి

–బిజెపి నాయకులు స్నిగ్ద రెడ్డి...– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజా గొంతుక). జోగులాంబ గద్వాల జిల్లా గట్టుమండలం ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శం గా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకురాలు డికే స్నిగ్ధారెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం ధరూర్ మండలంలో ద్యాగదొడ్డి, ఉప్పేర్, మన్నాపురం, తదితర గ్రామాలలో ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షి అయ్యాడని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని వారు కోరారు. అనంతరం ద్యాగదొడ్డి గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, కోశాధికారి మీర్జాపురం రామచంద్రా రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, ధరూర్ మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, రఘు గౌడ్ ,యువ రాజ్ తదితరులు ఉన్నారు..

## బీసీ రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ను ఉపసంహరించుకోవాలి



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ (ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 7)సూర్యాపేట:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ42% రిజర్వేషన్లపై హైకోర్టులో రెడ్డి జాగృతి మాధవరెడ్డి వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ పూలే విగ్రహాల వద్ద మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టారు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నరసింహ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ అంటూ రెడ్డి కో హటావో– బీసీ రిజర్వేషన్లు బచావో అనే నినాదంతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలము మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో దామాషా పద్ధతి ప్రకారం చట్టసభల్లో విద్యా ఉద్యోగాల్లో రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం ఇవ్వాలని కోరారు. బీసీలు రాజ్యాధికారం కావాలని గత 30 సంవత్సరాల నుంచి బీసీ సంఘం తరపున అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నామని, తొమ్మిది శాతం ఉన్న అగ్ర కులస్తులు రాజ్యాధికారం చేస్తూ బీసీలపై కుట్రపూరితంగా వారి సంక్షేమాన్ని మరిచి ఉక్కు పాదంతో అణచివేస్తున్నారని బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని రాజ్యాధికారం దిశగా బహుజనులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 79 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో ఇంతవరకు బీసీలు 90% కులాలు కనీసం వార్డు మెంబర్లు కూడా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీల రెడ్డి కులస్తులు బీసీల మీద ఏదో ప్రేమ చూపిస్తున్నట్లు చేస్తూ వెనుకంగా కుట్రపన్నీ ఈ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి పూనుకున్నారని, ఏమాత్రం బీసీల మీద అన్ని రాజకీయ పార్టీల రెడ్డి కులస్తులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెడ్డి జాగృతి సంస్థ అధ్యక్షుడు మాధవరెడ్డిని పిలిచి వెంటనే హైకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరింప చేయించాలని బీసీ సంఘాలన్నీ కూడా ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు భూపతి నారాయణ గౌడ్, దారవి వెంకన్న యాదవ్, జిల్లా కార్యదర్శి గొట్టిపర్తి శ్రీకాంత్, బీసీవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు,యలగందుల సుదర్శన్, బండపల్లి శ్రీనివాస్ ,బైరు విజయ్ కృష్ణ, బత్తుల దశరథ, మట్ట రమేష్, తన్నీరు వాసుదేవ్, బంటు నాగేందర్, జక్కుల రామచందర్ యాదవ్, దోరేపల్లి రవి శీలం శ్రీనివాస్, యలగందుల వెంకటేశ్వర్లు, జమలాపురి నరేష్, గంగాధర జానకి రాములు, బడుగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన స్వగ్రామం ఇనుగుర్తి వాసులు

ప్రజాగొంతుక /ఇనుగుర్తి/ అక్టోబర్/ 7 బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా మాజీ సర్పంచ్ జాటోత్ హరిచంద్, గుజ్జునూరి బాబూరావు,వేతమల్ల చంద్రయ్య,వడ్లూల వెంకన్న,పెండ్లి మహేందర్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




ప్రజా గొంతుక వర్ధన్నపేట 7 అక్టోబర్ 2025 స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జర్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు.మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం మిక్స్ వెజిటబుల్ కర్రీ వడ్డించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఆదేశించారు.వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, అదేవిధంగా రాయపర్తి రైతు వేదిక ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇల్లు లబ్ధిదారు నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ పరిశీలించి సాబాషా దంపతులను అభినందించి త్వరగా గృహప్రవేశం చేయాలని కోరారు.అనంతరం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ పీడీ గణపతి, డి బి సి డి వో పుష్పలత, నోడల్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు ఉన్నారు.



# గ్రూప్ వన్ ఆఫీసర్ మారుతికి ఘనంగా సన్మానం

గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎన్నికైన తిర్మలపూర్ గొల్ల చిన్న ఆంజనేయులు కుమారుడు మారుతికి ఘనంగా సన్మానం.గ్రూప్ వన్ ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఉద్యోగం సాధించిన మారుతిని యువత ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి. పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల వెంకయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఈ మధ్యలోనే గ్రూప్ వన్ ఫలితాలు తిరుమలాపూర్ గ్రామవాసి మారుతి గ్రూప్ వన్ ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఉద్యోగం రావడం చాలా అభినందనీయం.కులకచ్ర మండల కేంద్రంలో తన నివాసంలో మారుతి తల్లిదండ్రులు అయినా గొల్ల పద్మమ్మ చిన్న ఆంజనేయులు మారుతిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు మార్చుల గ్రామం నుండి గ్రూప్ వన్ ఉద్యోగాలు రావడం ఈ మండలంలో అందరికీ సంతోషకరమైన విషయమని తెలియజేశారు.యువత ప్రతి ఒక్కరు మారుతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.మారుతి రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ రామచంద్రయ్య,చీపిరి రాములు, శశిధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మోహన్ నాయక్,అబ్బుల్,రాజేందర్ రెడ్డి, బాలకృష్ణ,సత్తయ్య,మారుతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం08 అక్టోబర్2025

## డిడి ట్రైబల్‌వెల్ఫేర్‌ఇంచార్జ్‌అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐ టి డి ఎ గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను రిటైర్డ్ ఏ సి ఎం ఓ రమణయ్య డిడి ట్రైబల్ వెల్ఫేర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం నాడు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఛాంబర్ లో అశోకుని కలిసి బొకేను అందించారు. కార్యాలయంలోని సెక్షన్లకు సంబంధించిన పనుల విషయంలో సలహాలు సూచనలు ఇస్తూ సిబ్బందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రిటైర్డ్ ఏ సి యం ఓ రమణయ్య డిడి కి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వాల్మీకి జయంతి ఉత్సవం ఓదెలలో ఘనంగా నిర్వహణ



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సత్యాన్ని నిరూపించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవం ఘనంగా జరుపుకుంది. శ్రీ వాల్మీకి మహర్షి శ్రీ రామాయణాన్ని 24,000 శ్లోకాలతో రూపొందించి, లోకానికి ధర్మమార్గాన్ని చూపిన పూజనీయ గురువుగానూ ప్రసిద్ధి చెందారు. ఉత్సవంలో వేదమంత్రోచ్ఛరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ యజమానులు, స్వచ్ఛంద సేవకులు, భక్తజనులు శ్రీ వాల్మీకి మహర్షి జీవిత మార్గదర్శకతను గుర్తుచేసి, సాంప్రదాయ ధర్మసూత్రాలను పునరుద్ధరించడానికి ప్రత్యేక భక్తిభావంతో పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం మహర్షి వాల్మీకి చిత్రపటానికి ఎంపిడిఓ అంజనేయ రెడ్డి చేతుల మీదుగా పూలదండ వేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంపీఓ రాజశేఖర్, సూపర్డెంట్ నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్ర కాష్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జి. తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలి ఎమ్మెల్యేతో మంత్రులు నేరుగా అభివృద్ధి అంశాలపై చర్చ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఆదిలాబాద్ జిల్లా పర్యటనలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నివాసానికి మంగళవారం రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక %ఙ% పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గౌరవంగా చేరుకున్నారు. మంత్రులకు ఎమ్మెల్యే విజయరమణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. స్థానిక ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చలకు వేదికగా మారిన ఈ భేటీ సమర్థవంతమైన అభివృద్ధి సంభావనలకు దారి తీసింది.

# గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంమారుమూల ఆదివాసి గిరిజన గూడెంలలో నివసిస్తున్న గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జల్ జంగిల్ జమీన్ వారికి చెందవలసిన హక్కులు సాధించుకోవడానికి నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు అమరజీవి కొమరం భీమ్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో అమరవీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ గిరిజన గోండితెగకు చెందిన కొమరం చిన్ను, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ తాలూకా, సంకెపల్లి గ్రామంలో జన్మించాడని, కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని, అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలు,చట్టాలు తోసిపొచ్చాడని, నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్, భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించాడని, ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమరం భీం జల్ జంగల్ జమీన్ నినాదానికి ప్రతికగా నిలిచిపోయాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయములో భాగం అని నినాదిస్తూ, 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీమ్ నిజాం సర్కారు గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని, 15 ఏళ్ల వయసులో అటవీక శాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం భీమ్ కుటుంబం కెరమెరి ప్రాంతంలోని సుర్దాపూర్ కు వలస వెళ్లిందని, సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతని హతమార్చి అస్సాం వెళ్లిపోయాడని, ఐదేళ్లపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కెరమెరి గ్రామానికి చేరుకున్నాడని, నిజము నవాబు పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్క తాటిపై నడిపించి ఉద్యమం సాగించాడని, భీమ్ కు కుడి భుజంగా కొమరం సూరు కూడా ఉద్యమంలో పాల్గొన్నాడని, వెడ్మా రాము కూడా బిమ్ కు సహచరుడిగా ఉన్నాడని, నిజాం సైన్యం మీద, అటవీ సిబ్బంది పైన కొమరం భీమ్ కొదమ సింహంలా గర్జించాడని,కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం భీమ్ స్థావరాలను సైన్యం చుట్టూముట్టగా జోడేఘాట్ అడవుల్ల 1940, అక్టోబర్ 27న అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయూజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీం వీరమరణం పొందాడని ఆయన అన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమరం భీముని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు మన వంతు సహకారం అందించి వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎస్ ఓ భాస్కర్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి రాజారావు, ఏసీఎంవో రమేష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### మండల కేంద్రంలో రెండోవ, ఆధార్ అప్డేట్ కేంద్రన్ని

## ఏర్పాటు చేయాలి

ప్రజాగొంతుక /కేసముద్రం /అక్టోబర్ /7 కేసముద్రం మండల మున్సిపాలిటీ పరిధిలోని ఉపతపాల కార్యాలయంలోని ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శ. జల్లే జయరాజు మాట్లాడుతూ గతంలో కేసముద్రం మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం, మూడు ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. కానీ గత కొన్ని నెలలుగా బిస్ ఎన్ ఎల్, ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రం మూసివేయడమైనది. అప్పటినుండి మండలంలో రెండు ఆధార్ అప్డేట్ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి ఇప్పుడు మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని కూడా మూసివేయడంతో స్టేషన్ లోని తాపాల కార్యాలయం నందు ఒక్కటే ఉండడం వలన మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయ0 7 గంటలకే బారులు తీరుతున్నారు. ఆధార్ అప్డేట్ కోసం నిలువ నీడ లేకుండా ఎర్రటి ఎండలోనే ప్రజలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలబడుతు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప తపాల కార్యాలయంలో ఉన్న ఆధార్ అప్డేట్ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నిర్వహించబడుతుంది. ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన వారందరికీ ఒంటి గంట వరకు కొంతమందికి మాత్రమే ఆధార్ అప్డేట్ అవుతుంది ఒంటి గంట తర్వాత ఆధార్ అప్డేట్ సెంటర్ బంద్ చేయడం వలన చాలామంది ఆధార్ అప్డేట్ కాకుండా తిరిగి వెళ్ళిపోతున్నారు. కాబట్టి మండల ప్రజల సౌకర్యార్థం, మరొక ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమరపు ఎల్లయ్య వివిధ గ్రామాల ప్రజలు వీరన్న ప్రేమ్ కుమార్ గుంల లాకావత్ వీరన్న నునావత్ వెంకన్న ప్రభాకర్ భానోత్ శంకర్ మహేశ్వరి నందిని పావని నవ్య అశ్విని వాలియా రమ్య రమేష్ తదితరులు ఉన్నారు.



## కమీషనరేట్ లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళ వారం రోజున మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , పోలీస్ అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,.ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని సీపీ అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలను మనకు బోధించిన అమృత గ్రంథం. ఆయన బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయి. మానవత్వం, సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీ అన్నారు.ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఓ శ్రీనివాస్ ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సూపరింటెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్ కుమార్, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత




ప్రజా గొంతుక అక్టోబర్ 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ పట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కుక్కునూరు మండలం, ఇబ్రహీంపేట నుండి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా హైదరాబాద్ తరలిస్తున్న ఇసుక లారీ తో పాటు సదరు వ్యక్తులను ములకలపల్లి పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ విషయమై ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ.ఎలాంటి పత్రాలు లేకపోవడంతో తాళ్లపాయ మార్గంలో పెట్రోలింగ్ చేసే క్రమంలో లారీని ఆపి పరిశీలించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా బోనకల్ ఆర్ఓబి



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్/ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి రావినూతల పంచాయితీ కి మధ్య నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పై గుంతలు తేలి పలు ప్రమాదాలకు కారణం అవుతూ బ్రిడ్జి నిర్మాణం లో ఉపయోగించిన ఇనుప సువ్వలు బయటకు తేలి ప్రమాదకరంగా ఉన్నాయ్ ఇ బ్రిడ్జి పై పలు ప్రమాదాలు జరిగి ఎందరో వాహన సోదకులు చేతులు కాళ్ళు విరగ కొట్టుకున్నారు... ఇంత పెద్ద బ్రిడ్జిపై లైటింగ్ లేక పోవడం విచార కరం ఇన్ని ప్రమాదాలు జరిగి ఇంత సమస్యాత్మకంగా ఉన్న ఈ బ్రిడ్జిని ఆర్ అండ్ బి అధికారులు కానీ రాజకీయనాయకులు కానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరం ఇక నైనా వాహనసోదకుల ప్రాణాలు పోక ముందే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకుని గుంటలు పూడ్చి లైటింగ్ ఏర్పాటు చెయ్యవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ధర్మపురిలో చాగంటి ప్రవచన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అడ్లూరి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి నియోజకవర్గం శ్రీమఠం ఆవరణలో ఈ నెల 11, 12 తేదీల్లో జరగనున్న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సభావేదిక, పార్కింగ్ స్థలాలు, భక్తుల వసతి వంటి ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం సాఫీగా, ఘనంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొద్ది రోజుల క్రితం కాకినాడలోని చాగంటి కోటేశ్వరరావు నివాసానికి వెళ్లి, ధర్మపురి ప్రవచన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందజేశానని మంత్రి తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సభకు ధర్మపురి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని భక్తులు, ప్రజలు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జగద్గురు శంకరాచార్యులు ఈ నెల 19న వేములవాడ ఆలయానికి, 20న ధర్మపురి ఆలయానికి రావాల్సిందిగా స్వామివారిని ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కుమారుడు హరిశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ధర్మపురి ఆలయ డాక్యుమెంటరీ' ప్రోమోను చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు

## ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు ఎంపీ



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ న్యూయార్క్ లో జరిగే 80వ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు మంగళ వారం రోజున బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరఫున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఈసారి జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఎంపిక కావడం గర్వకారణం. అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐ ఎన్ సి) పార్టీ తరఫున ఈ అవకాశం లభించిన ఇద్దరిలో గడ్డం వంశీకృష్ణ కుమారి షెల్జా మాత్రమే ఉండటం విశేషం. ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా , ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించనున్నారు.

# వైకుంఠధామంలో కరువైన వెలుగు అంధకారంలో చివరి యాత్రలు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, నారాయణగిరి గ్రామంలోని వైకుంఠధామం పరిస్థితి పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో మృతదేహాలను అంత్యక్రియల కోసం వైకుంఠధామానికి తీసుకువెళ్తున్నప్పుడు, అక్కడ లైటింగ్ సౌకర్యం లేక అంధకారంలో అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోందని వారు వేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు, వివిధ కుల సంఘ నాయకులు, పెద్దలు గ్రామపంచాయతీ పాలకుల నిర్లక్ష్యంపై మండిపడుతూ వైకుంఠధామంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేయడం మాత్రం తెలుస్తుంది కానీ గ్రామంలోని ముఖ్యమైన ప్రజా సదుపాయాల పరిస్థితి తెలియదా? అంటూ పంచాయతీ సిబ్బందిపై విమర్శలు గుప్పించారు. గ్రామ ప్రజలు అధికారులు తక్షణమే స్పందించి, వైకుంఠధామంలో వెలుగు సదుపాయాలు, నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. నాయకులు ఉన్నారన్న మాట తప్ప గ్రామం అభివృద్ధి దిశగా కదలడం లేదు. మేము ఇది చేశాం, అది చేశాం అంటూ చెప్పుకోవడం తప్ప చేయడం ఏమీ లేదు అంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చివరి యాత్ర కూడా చీకట్లో సాగకూడదు అని ఆవేదనతో తెలిపారు...

## పోలీసుల సోదాలో 80 వేల రూపాయల నగదు పట్టివేత



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో మంగళవారం పోలీసుల పెట్రోలింగ్‌లో మల్లారెడ్డి అనుమానాస్పదంగా కనిపించాడు. తన వద్ద సోదా చేసినపుడు రూ. 80 వేల నగదు లభించింది. డబ్బులకు సంబంధించి అతను ఎటువంటి ఆధారాలు చూపలేకపోవడంతో, పోలీసులు దీనిని ఎన్నికల నియమావళి ఉల్లంఘనగా భావించి నగదును సీజ్ చేసి, పెద్దపల్లి కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో అప్పగించారు. పోలీసులు నియమావళి కింద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.




ప్రజాగొంతుక మెదక్ నియోజకవర్గ రిపోర్టర్ సద్దాం హుస్సేన్ దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గతంలో పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలోఎన్నో నిరంకుశ నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి ప్రజలు కోరి కోరి ఎన్నుకున్న ప్రజాపాలనా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో మరియు ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో జనగామ నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎలక్షన్ ఏదైనా కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉంటుందని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆవుల కొండలరావు



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్/ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎం జె పి బోనకల్ కళాశాల విద్యార్థి అవుల కొండలరావు ఎంపిక బోనకల్ కళాశాల విద్యార్థి మధిర మండలం కృష్ణాపురం లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర కళాశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆర్చరీ క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడకు పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపాల్ సుష్మ (డి సి ఓ) మాట్లాడుతూ కళాశాల విద్యార్థి అన్ని రంగాలలో తమ ప్రతిభ తో ముందుండి ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థిని అభినందించారు విద్యార్థి అభిరుచులను పరిగణలోకి తీసుకొని వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్స్ పి వెంకటేశ్వర్లు జి రవి తెలిపారు.



## ఆపదలో అండగా నిలిచిన రామన్న...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన శ్రీపతి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సాయం గా 5000 రూపాయలు అందించారు. ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుదర్శన్ పెద్దకొడుకు, చిన్న కొడుకు నారాయణ , బుడిగ రామచంద్రం, దత్రపులాజర్, కుమ్మరి సత్యనారాయణ, నీల పాపయ్య, కోక్కలకొండ లింగయ్య, నర్సింగా ఎల్లేష్, గడ్డం అచ్చయ్య, శ్రీపతి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 33వ కొండగట్టు గిరి ప్రదక్షణ

ప్రజా గొంతుక /మల్యాల అక్టోబర్07మల్యాల మండలం ముత్యంపేట లో ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు 33 వ గిరి ప్రదక్షిణ మంగళవారం రోజున చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు గిరి ప్రదక్షిణ కి చాలా మంది రావడం చాలా సంతోషమని అన్నారు. గిరి ప్రదక్షిణలో 80 ఏళ్ల వృద్ధురాలు కూడా పాల్గొన్నది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు,మల్యాల,కొడిమ్యాల, మండలంలో ని వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు ,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతిని ధి అక్టోబర్ 7 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల నియోజక వర్గంలో మల్దకల్ మండలం బిజ్జ రాం,ఉలిగే పల్లి,గట్టు మండలం లోని ఆలూరు, కెటి దొడ్డి మండలం చింతల కుంట గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూ జలు నిర్వహించి నివాళులు అర్పించిన జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి ఈ సందర్భంగా డికె.స్నిగ్ధా రెడ్డి మాట్లాడు తూ..మహాకవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. కృషి ఉంటే మనుషులు మహనీ యులవుతారని, అలాంటి వారిలో వాల్మీకి మహర్షి ఒకరని అన్నారు. అందుకనే వాల్మీకి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా పండుగల జరుపుకుం టున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలిగేర నల్లా రెడ్డి, జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్రా రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకరేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివా సులు, గట్టు మండల అధ్యక్షుడు నాగయ్యా,బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, పోలీస్ తిమ్మప్ప, సాయి,రఘు గౌడ్ తదితరులు ఉన్నారు.